# రసరంజని

ద్వాదశ వార్షికోత్సవాలు
మార్చి 9,10-2006

RASARANJANI



SOUVENIR
2006

# New Year gift to the Citizens from HUDA



Chinnatalla Kunta Park

A new land mark in the city, HUDA has developed a Landscape Garden at Chinnatalla Kunta near the Inner Ring Road under Rajendra Nagar Municipality limits. During the first Rajiv Nagara Bata, the foundation stone was laid by the Hon'ble Chief Minister, Dr. Y.S. Rajasekhara Reddy on 9th January 2005. The park has an area of Ac.2 - 20 Guntas with an oval shaped water body in the center of the park. The water pond is provided with pathways around and railing. A 500 mt long walkway along the periphery of the garden with lawns and connected pathways to the water pond have been provided. The Park has been inaugurated on 14th February 2006 by Smt. P. Sabitha Reddy, Hon'ble Minister for Mines & Geology, Infrastructure, Investment, IT & C.

Amenities like parking lot, ticketing counter, entry plaza, restaurant, Children's play equipment & toilets are developed within the landscape garden. Lush green lawn with carpet grass has been developed over an extent of 16,000 Sq. ft, and flowering shrubs to add colour and different species of ornamental trees are planted in the landscape garden and pŏnd surroundings. The cactarium with dozen varieties of cactus plants with rockery and ornamental plants are added attractions to the landscape garden.

A good lung space to breath fresh for the residents.

**Hyderabad Urban Development Authority**
1-8-323, Paigah Palace, Police Lines, Rasoolpura, Secunderabad-500 003.
Ph: 27905371 / 27900126 / 127, Fax: 040-27903185 E-mail: hyd2_hudahyd@sancharnet.in
Visit us at: www.hudahyd.org

# అల్వాల్ పురపాలక సంఘం రంగారెడ్డి జిల్లా





శ్రీ కె. రంగారావు
మున్సిపల్ శాఖామంత్రి



పి. జనార్దన రెడ్డి
ఎమ్మెల్యే ఖైరతాబాద్



శ్రీ అంజన్ కుమార్ యాదవ్
యం.పి. సికింద్రాబాద్



శ్రీ జి. సాయన్న
యం.యల్.ఏ., కంటోన్మెంట్



శ్రీ సర్వే సత్యనారాయణ
ఎం.పి., సిద్దిపేట



శ్రీ వి. శ్రీనివాసగౌడ్
చైర్మన్, అల్వాల్ పురపాలక సంఘం

* గౌరవ ముఖ్యమంత్రిగారి నిధుల క్రింద మంజూరైన 100.00 లక్షల రూపాయలతో రెండు భారీ మంచినీటి సరఫరా పైపులైనుల పనులు చేపట్టుట జరిగినది.
* ప్రభుత్వమువారు మంజూరు చేసిన యస్.యస్.డి.పి. పథకము క్రింద 257.30 లక్షల విలువ గల (96) వివిధ అభివృద్ధి పనులు చేపట్టుట జరిగినది.
* ప్రభుత్వము వారు మంజూరు చేసిన కరువు నివారణ పథకము క్రింద రూ.లు 60.00 లక్షల విలువ గల (34) వివిధ మంచినీటి సరఫరా అభివృద్ధి పనులు చేపట్టుట జరిగినది.
* ప్రభుత్వమువారు మంజూరు చేసిన రూ.లు 10.00 లక్షలు మరియు పురపాలక సంఘ సాధారణ నిధుల క్రింద రూ.4.00 లక్షలతో మొత్తము రూ. 14.00 లక్షలతో గోల్నాక చౌరస్తా యందు ఇ-సేవా భవన నిర్మాణపు పనులు పూర్తిచేయడం జరిగినది.
* 16 నుండి 18వ విడత జన్మభూమి పథకము క్రింద రూ.లు152.68 లక్షల విలువ గల (34) వివిధ అభివృద్ధి పనులు చేపట్టబడినవి.
* రూ. 90.00 లక్షలు వెచ్చించి పురపాలక సంఘ కార్యాలయ నూతన భవన నిర్మాణము చేపట్టుట జరిగినది.
* మెగాసిటీ ప్రాజెక్ట్ క్రింద రూ. 600.00 లక్షల విలువగల పలు మంచినీటి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మరియు 3,400.00 లక్షల రూపాయల అంచనాలు గల భూగర్భ డ్రైనేజి నిర్మాణపు ప్రతిపాదనలు మంజూరి కొరకు ప్రభుత్వమువారికి పంపడమైనది.
* అన్ని శాఖలలో కంప్యూటరీకరణకు శ్రీకారం
* పారిశుద్ధ్య, నీటి సరఫరా మరియు కంప్యూటరీకరణ సేవల ప్రైవేటీకరణ.
* ప్రజల ముంగిట కంప్యూటరీకరణ వ్యవస్థ ద్వారా వివిధ సేవల అందుబాటు.
* రోడ్డు వెడల్పు కార్యక్రమము చేపట్టుట జరిగినది.
* డ్వాక్రా గ్రూపులు మహిళా గ్రూపులవారికి (150) గ్రూపులవారికి బ్యాంకులద్వారా నేరుగా రూ.లు 30.00 లక్షల రుణ సదుపాయం. (125) మందికి ఆదరణ పథకము క్రింద మంజూరు (3,500) గ్యాస్ కనెక్షన్లు మహిళలకు మంజూరు (130) మందికి ఎస్.జె.ఎస్.ఆర్.వై పథకము క్రింద వ్యక్తిగత ఋణాల మంజూరు. (60) గ్రూపుల వారికి ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా (రూ.లు 15.00 లక్షలు) ఋణాల మంజూరు. (18) గ్రూపుల వారికి బి.సి. కార్పొరేషన్ ద్వారా (రూ.లు 5.00 లక్షలు) మరియు బ్యాంకుల ద్వారా 121.00 లక్షల ఋణాల మంజూరు.
* మహిళా గ్రూపుల వారికి నేరుగా శానిటేషన్ పనుల అప్పగింత.
* మహిళా గ్రూపులకు నేరుగా డంపర్ ప్లేసర్ అప్పగింత.
* వివిధ ప్రభుత్వ పథకాలలో మహిళలకు ప్రాధాన్యత.
* శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ.
* వృద్ధాప్య పెన్షన్ మరియు వికలాంగుల పెన్షన్ మరియు వితంతు పెన్షన్ మంజూరు.
* పచ్చదనము - పరిశుభ్రత కార్యక్రమము క్రింద చెట్ల పెంపకము తద్వారా పర్యావరణ సమతుల్యతను సాధించడం.
* సంపూర్ణ అక్షరాస్యత సాధన.
* పురపాలక సంఘ పరిధియందు అన్ని ఇండ్లకు మరుగుదొడ్ల వసతి ఏర్పాటు.
* డి.ఎఫ్.ఐ.డి. మరియు సి.ఐ.ఐ.పి. నిధుల ద్వారా పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి.

# DEVELOPMENTAL ACTIVITIES - ALWAL MUNICIPALITY

Alwal Municipality constituted as Grade - III in 27-02-1987 and upgraded as Second Grade in 2001 with an area of 48.80 Sq. Kms and population of 93,206 (2001 Census).

**1.Rajiv Gruha Kalpa Housing Scheme :** 3283 beneficiaries are registered.

**2.Rs.1200/- Water Tap Connection :** 327 No's of Individual house service connections were given for PBL families and 89 No's. are pending.

**3.ILCS Stage - III (Integrated Low Cost Sanitation) :** Sanctioned 1774 No's of Units with cost of Rs. 80.00 Lakhs 974 No's of unit completed with cost of Rs. 38.07 Lakhs.

**4.APURMS :**

| | | | |
|---|---|---|---|
| **Ist Phase-1**0 works (Modern Lighting System) | | : | Rs. 180.19 Lakhs |
| 3 works (Roads) | | : | Rs. 73.12 Lakhs |
| | **Total** | : | Rs. 253.31 Lakhs |
| **IInd Phase (5) Packages** | : 9 No's Work | : | Rs. 286.39 |
| | : 2 No's Work | : | |
| **5. Megacity project** | : 7 No's Work | : | Rs. 4.88 Crores Under tender process |
| **6.CMAPP** | : 10 No's Work | : | Rs. 3.33 Under preparation of detailed estimate |
| **7.City Challenging Fund** | : 3 No's Work | : | Rs. 0.65 Lakhs completed |

**8. UPADHI (Urban Programme for Advancement of Household Income)**

With collaboration of Dr. Rddy's foundation and American India Foundation (AIE), 360 Urban poor in age groups of 18-35 years were trained in 2 batches on market oriented demand - driven courses and placement was provided for them (IInd batch is in under progress)

**9.General Fund Works (2005-06) taken in prajapratham (Rs. in Lakhs)**

| | | |
|---|---|---|
| **1. Roads** | : | Rs. 143.95 |
| **2. Drains** | : | Rs. 68.23 |
| **3. Water Supply** | : | Rs. 41.16 |
| **4. Miscellaneous** | : | Rs. 13.33 |

# రసరంజని

ద్వాదశ వార్షికోత్సవాలు
మార్చి 9,10-2006

RASARANJANI



SOUVENIR
2006

## RASARANJANI

An organization to promote Theatre activity

*Hon. Founder-President*

**H.J. Dora,** IPS

*President*

**K.V. Ramana,** IAS

*Vice-Presidents*

**B.Ch.V. Subba Rao**
**Chatla Sreeramulu**

*Secretary*

**M. Nagabhushana Sarma**

*Joint Secretary*

**M. Francis**

*Treasurer*

**D. Someswara Rao**

*Executive Members*

**S. Mohan**
**M. Kameswara Rao**
**B.P. Prasada Rao**
**C. Narayana Swamy**
**Y. Mallikarjunam**

# రసరంజని

# ద్వాదశ వార్షికోత్సవాలు

## ఆహ్వానం

**తేది : 9-3-2006** **సా॥ 6-30 గం॥లకు**

### సభా కార్యక్రమం

| | | |
|---|---|---|
| ముఖ్య అతిథి | : | గౌరవనీయులు **శ్రీ కొణిజేటి రోశయ్య**గారు<br>ఆర్థికమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం |
| అధ్యక్షులు | : | **శ్రీ కె.వి. రమణ**, ఐ.ఏ.యస్.<br>కమీషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ |
| ఆత్మీయ అతిథులు | : | **శ్రీ జ్వాలాముఖి**, ప్రఖ్యాత కవి, విమర్శకులు<br>**శ్రీ డి. విజయభాస్కర్**, ప్రఖ్యాత నాటకకర్త |

**నాటక ప్రదర్శన** సా॥ 7-00 గం॥లకు

### మరో మొహెంజొదారో

రచన : యన్.ఆర్. నంది

దర్శకత్వం : మిక్కిలి ఫ్రాన్సిస్

**తేది : 10-3-2006** **సా॥ 6-30 గం॥లకు**

**నాటక ప్రదర్శన**

### ప్రతాపరుద్రీయం

రచన : వేదం వేంకట రాయ శాస్త్రి

దర్శకత్వం : ఆచార్య మొదలి నాగభూషణశర్మ

**వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి.**

**K.V. RAMANA,** I.A.S.
Commissioner for Information &
Public Relations
Govt. of Andhra Pradesh

Hyderabad
04.03.2006

RASARANJANI

# రమణీయమ్

ఒక నాటక సంస్థ 12 సంవత్సరాల పాటు మనగలగడం విశేషం. కేవలం నాటక పరిషత్తుల కోసం నాటకాలు ప్రయోగించడంతో ఆగక ప్రతి నెలా ఒక నాటకాన్ని ప్రదర్శించగలగడం ధైర్యంతో కూడిన ప్రయోగం. అంతేకాక, ప్రతి నాటక ప్రదర్శనకు కొంతైనా ప్రవేశరుసుమును ఉంచి తద్వారా నాటక సమాజాల, ప్రేక్షకుల పరస్పర సంబంధాలని, బాధ్యతలని నిర్వచించే ప్రయత్నం ధైర్య సాహసాలతో కూడిన ప్రయోగం. ఈ ప్రయోగ బాధ్యతలను స్వీకరించిన సంస్థ 'రస రంజని'.

స్వయంగా తమ సభ్యులు ప్రదర్శించే నాటకాలనే కాక, జంటనగరాలలోని (అప్పుడప్పుడూ ఇతర ప్రదేశాలకు చెందిన) ప్రఖ్యాత నాటక సమాజాల నాటకాలను తమ వేదిక మీద ప్రదర్శింప చేయడం, వారికి వేదికను, ప్రేక్షకులను, తగు ప్రచారాన్ని యిస్తూ వారికి కొంత పారితోషికాన్ని కూడా యిస్తూ ప్రతినెలా నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేయడం రసరంజని ధ్యేయాలలో ఒకటి. దాదాపు నలభై శాతం నాటకాలు అలా ప్రదర్శించపబడ్డవే!

తెలుగు నాటకరంగ సమగ్రాభివృద్ధి రసరంజని ప్రధాన లక్ష్యం. అందుకు అనుగుణంగానే అనేక శిక్షణా శిబిరాలను, నాటకోత్సవాలను ఏర్పాటు చేసింది.

RASARANJANI

రచనా సౌష్టవం కల కొత్త నాటకాల రచన, ప్రదర్శనలకు ప్రాధాన్యం యివ్వడం, సరికొత్త ప్రయోగాలకు ప్రోత్సాహం యివ్వడం, ప్రేక్షకుల ఆమోదాన్ని పొందే నాటకోత్సవాలను నిర్వహించడం, నాటక రచనలోను, సాంకేతిక నిర్వహణలోను శిక్షణా శిబిరాలను ప్రారంభించడం, నాటక విద్యాలయం, దానికి అనుబంధంగా పూర్ణకాల సంచార నాటక శాఖను స్థాపించడం రసరంజని ముందు ఉన్న కొన్ని ప్రణాళికలు.

నాటక మిత్రులను నాటక వీక్షణం వైపుకు ప్రోత్సహించడానికి వార్షిక సభ్యత్వం, కేవలం 100 రూపాయలకే 12 నాటకాలు చూపించే కార్యక్రమాన్ని చేపట్టాం. 500 మంది సభ్యులను చేర్పించడం మా ధ్యేయం.

నాటకాభిమానుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలను రానున్న కాలంలో విజయవంతంగా కొనసాగించగలమని మా విశ్వాసం.

# కార్యదర్శి నివేదిక

1993 మార్చి 8న కన్యాశుల్కం నాటక ప్రదర్శనతో ప్రారంభమైన రసరంజని 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగు పెట్టింది. కాని అంతకు ముందు రెండు సంవత్సరాలుగా మేం చేసిన ప్రయత్నాల ఫలితం యింత ఫలవంతం అవుతుందని ఆనాడు మేము ఊహించలేదు. 1991 జులై 24నాడు మొదటిసారి నిజాం కళాశాలలోని నాటక విభాగం ఆహ్వానం మేరకు నగరంలోని పలు ప్రముఖ నాటకాభిమానులు పాల్గొన్న సభలో 'నాట్య సంఘ్' వంటి మరో సంస్థను రూపొందించాలనీ, ఒక రిపర్టీని స్థాపించాలనే ధ్యేయాలతో ఒక సంస్థను ప్రారంభించాలన్న నిర్ణయం జరిగింది. ఆ తరువాత నాలుగుసార్లు కలిశాం. సమానమైన అభిప్రాయాలు ఉన్న మేము యితరుల సలహాలను కూడా స్వీకరించి రసరంజనిని ప్రారంభించాం.

ఈ పన్నెండు సంవత్సరాల కాలంలో తెలుగు నాటక రంగ పురోభివృద్ధి కోసం నాటక సంస్థలతో, నటీనటులతో, దర్శక సామాజికులతో మమేకం అయి పలు కార్యక్రమాలు నిర్వహించాం.

అందులో మొట్టమొదటిది 'ప్రతినెలా కొత్త నాటకం' కార్యక్రమం. మొదటి వారానికి 5 రోజుల చొప్పున ఒక నాటకం యివ్వాలని తలచాం. ఒక సంవత్సరం పాటు ఆ కార్యక్రమాన్ని పంటిబిగువున గడిపాం. నిజం చెప్పాలంటే అన్ని వారాలు నాటకాలు వేయడానికి తగినన్ని నాటకాలు కాని నాటక సంస్థలు కాని లేవు. ఉన్న సంస్థలు కూడా 6 నెలలు పరిషత్తులలో పాల్గొనడం వలన మాకు అందుబాటులో లేకుండా పోయాయి. కొన్నాళ్ళు రోజుకు రెండు చొప్పున నాటికలను ప్రదర్శించాం. కాని నాటికల ప్రదర్శనలకు ఎన్నో వేదికలు ఉండడంవల్ల, నాటకాభివృద్ధికి నాటికలకన్నా నాటక ప్రదర్శనలే ముఖ్యం అన్న మా నమ్మకం వలన నాటికలను వేయించడం మానుకున్నాం.

తరువాత రెండు సంవత్సరాలు వారానికి 3 రోజుల పాటు ఒకే నాటకాన్ని నెల అంతా (అంటే 12 ప్రదర్శనలు) ప్రదర్శించే వాళ్ళం. 6 ప్రదర్శనలు కాగానే ప్రేక్షకులు పలచబడిపోయేవారు. కాని మా అందుబాటులో ఒక నాటకశాల లేకపోవడం వల్ల అన్ని ప్రదర్శనలిచ్చే వీలు కలగక, యిప్పుడు నెలకు రెండు /మూడు ప్రదర్శనలకు పరిమితం చేశాం కాని 'ప్రతి నెలా కొత్త నాటకం' అన్న మా నిర్ణయం అమలు జరుగుతూనే వుంది.

మా రెండవ కార్యక్రమం మంచి నాటకాలను ప్రోత్సహించడం. నగరంలోని అనేక సమాజాలు తయారు చేసిన నాటకాలను మా ప్రేక్షకులకు అందించడంలో మేము కృతకృత్యులయ్యామని నిశ్శంశయంగా చెప్పవచ్చు. మేము వేస్తున్న నాటకాలలో నూటికి 60 శాతం బయటి సమాజాల నాటకాలు, నలభైశాతం రసరంజని ప్రదర్శనలు. ఒక సమాజానికి వేదికను యిచ్చి (ఏ నాటకశాలను నిర్ణయించినా కనీసం 3500/- అవుతుంది). కావలసిన పబ్లిసిటీ యిచ్చి, కరపత్రాలు పంచి పెట్టడమే కాక, ప్రదర్శక సమాజానికి నాటకానికి అయ్యే ఖర్చును బట్టి పారితోషికం యివ్వడం కూడా జరుగుతున్నది. ప్రతి బయటి ప్రదర్శనకు ఒక్కొక్కదానికి 10,000 నుంచి 15,000 రూపాయల వరకు ఖర్చు పెడుతూ, తెలుగు నాటక సాహిత్యంలో ఉత్తమ నాటకాలను, నూతన ప్రయోగాత్మక నాటకాలను స్వయంగా ప్రయోగిస్తూ, 12 నెలలూ కార్యక్రమాలు చేస్తున్న భారతదేశంలోనే ఏకైక సంస్థ రసరంజని.

నాటకం సమగ్రంగా అభివృద్ధి చెందడానికి నాటకరచన, నటన, దర్శకత్వం, సాంకేతిక నిర్వహణలు ముఖ్యం. ఈ అన్ని రంగాలలోను రసరంజని శిక్షణా శిబిరాలు నిర్వహించింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ సహకారంలో నిర్వహించిన నాటక రచయితల శిక్షణా శిబిరం, NSD-RRC వారి సహకారంతో నిర్వహించిన వర్క్‌షాప్, ఉపాధ్యాయ నాటక శిక్షణా శిబిరం ముఖ్యమైనవి.

రసరంజని తయారు చేసిన ఉత్తమ నాటకాలను హైదరాబాద్‌లోనే కాక, రాష్ట్రంలోని యితర ప్రదేశాలలోను, ఢిల్లీ, బొంబాయి, మధురై వంటి రాష్ట్రేతర ప్రదేశాలలోను ప్రదర్శించి మన్ననలు పొందడం జరిగింది. ప్రజానాయకుడు ప్రకాశం, శ్రీనాథుడు, అనగనగా ఒక రాజు, దేవుడు చేసిన బొమ్మ, మరో మొహెంజొదారో వంటివి ముఖ్యమైనవి. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, కేంద్ర సంగీత నాటక అకాడమీ, దక్షిణ ప్రాంత సాంస్కృతిక కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన నాటకోత్సవాలలో పాల్గొని తెలుగు నాటకానికి ప్రతిష్టలు తెచ్చింది.

రసరంజని చేసిన మరో ప్రయోగం కథానాటక సప్తాహం. ఉత్తమ కథలను నాటకాలుగా మలిచి ప్రదర్శించిన ప్రయోగం ఇది. అలాగ 'ఈ తరం ప్రేక్షకులకు క్రిందటి తరం నాటకాలు' అన్న పేరుతో జరిపిన వారంరోజుల ఉత్సవం అనితర సాధ్యమన్న రీతిలో ప్రేక్షకుల ప్రశంసలు పొందింది.

కేంద్ర మానవ వనరుల శాఖలోని సాంస్కృతిక విభాగం యిచ్చే ఆర్థిక వనరులతోను, పెద్దలు శ్రీ హెచ్.జె. దొర, శ్రీ కె.వి. రమణ, శ్రీ బి.సిహెచ్.వి. సుబ్బారావు వంటి పెద్దల సౌజన్యంతో సంవత్సరం పొడుగునా నాటక సంబంధిత కార్యక్రమాలను నిర్విఘ్నంగా చేస్తున్న ఏకైక సంస్థ రసరంజని.

13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన యీ శుభ తరుణంలో మీ అందరి ఆదరాభిమానాలతో యింకా చక్కని నాటక కార్యక్రమాలను ఇవ్వాలన్నది మా ఆకాంక్ష.

ఇంతవరకు తమ సహకారాన్ని అందిస్తున్న మా సంస్థ అధ్యక్షులు శ్రీ కె.వి. రమణగారికి, రజరంజని సభ్యులకు, ప్రముఖ నాటక సమాజాల వారికి, దర్శక, నటీనట, సాంకేతజ్ఞులకు, ముఖ్యంగా మమ్మల్ని వెన్నుదట్టి ముందుకు నడవండని ప్రోత్సహించే మా ప్రేక్షకులకు మా కృతజ్ఞతలు.

**మొదలి నాగభూషణ శర్మ**

# అభిరుచిని అలవాటును సంస్కరించే ప్రక్రియ రసరంజని కావాలి

- జ్వాలాముఖి

టిక్కెట్టు కొని నాటకం చూసే సాంప్రదాయాన్ని జంట నగరాల్లో అలవాటు చేసిన నాటక సంస్థ. "రసరంజని" - సంస్థ పేరు సాంప్రదాయ బద్ధంగా కనిపించినా అది ఏనాడూ సాంప్రదాయానికి అతుక్కుపోలేదు. పైగా అది అన్ని రకాల నాటకాల్ని ప్రోత్సహించి ప్రదర్శింపచేయడంలో అగ్రగామిగానే నిలిచింది. ప్రజాస్వామిక దృక్పథానికి పునాదులు వేసింది. అన్ని రకాల భావాలకు ఆదరణ కల్పించింది. రసరంజని జనరంజనిగా నిలదొక్కుకుంది.

సినిమా, టి.వి. యువతరం ఆలోచనల్ని పక్కదారి పట్టిస్తున్న కాలంలో, అభిరుచులు యాంత్రికంగా మారుతున్న సాంకేతిక విప్లవ సందర్భంలో నాటకాన్ని పునర్నిర్వచించాల్సిన అవసరం చాలా వుంది - "పరిషత్తు నాటకాలు" సినిమాకు "మెట్లు"గా నిలిచిపోయాయి. - "రంగస్థలం" ఒక ఉద్యమంగా తెలుగు నాట అభివృద్ధి చెందలేదు. - ఆ సమయం ఆసన్నమైంది.

రాజకీయ లక్ష్యాలు నిబద్ధతతో పని చేసిన కాలంలో "ప్రజా నాట్యమండలి" (ఇప్టా) సమస్త రంగస్థల ప్రక్రియలకు ఊతమిచ్చి ప్రజలకు దిశా నిర్దేశం ఇచ్చింది. ఒక నాటకం వందలాది ప్రదర్శనలు ఈయవచ్చు కాని, ఒక నాటకాన్ని వందలాది నాటక దళాలు ప్రదర్శనీయడం ఒక చారిత్రక సందర్భం - నాటకాల ప్రదర్శనతోపాటు జానపద కళా రూపాల్ని కూడా అదే స్థాయిలో అంతే విస్తృతంగా ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కలిగించడం ఒక అపూర్వ విషయం.

రంగస్థల నైపుణ్యం పెరిగింది. ప్రదర్శనా కళ ప్రేక్షకుణ్ణి కట్టి పడేసేట్టుగా కూడా అభివృద్ధి చెందింది. సురభి సాంప్రదాయాన్ని ఆధునికం చేసే చొరవా పెరిగింది. పద్య నాటకాలు మళ్లీ ప్రాణం పోసుకున్నాయి - డైలాగు నాటకాలు, పాత్రల వైచిత్ర్యాలు ప్రధానంగా ఉనికిలోకి వచ్చాయి.

ఇంకా ఒక అడుగు ముందుకు వేసి ప్రముఖ కథకుల కథల్ని నాటకీకరించి ప్రదర్శించే "పాతకొత్తల మేలు కలయిక" పెరిగింది. - చారిత్రక నాటకాలు రంగంమీదికి వచ్చాయి. అయినా నాటకం నిత్య జీవితంలో భాగంగా లేదు.

పూనాలో నాటకాభిమానులు సెలవుపెట్టి తెండూల్కర్ నాటకాలు చూడడానికి "మార్నింగ్ షో"కు వెళ్తారు. కర్నాటకలో గిరీష్ కర్నాడ్ నాటకాల్ని అంతే ఆబగా చూస్తారు. బెంగాల్‌లో నాటకాలు రాజకీయ చైతన్యాన్ని ఒక వైపు కాపాడగా మరోవైపు ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కాపాడుతున్నాయి.

హిందీ క్షేత్రంలో ముఖ్యంగా ఢిల్లీలో, నాటక రంగ శిక్షణలో అపూర్వ విజయాల్ని సాధించింది నాటకం. ఇటీవల ఢిల్లీ స్కూలు ఆఫ్ డ్రామా వారు హైద్రాబాద్‌లో వరసగా నాటకాలు వేశారు. అందులో "కొజ్జాల జీవిత" దుఃఖాన్ని తెలియజేసే "జానమ్" నాటక ప్రదర్శన సభూతో నభవిష్యతి - అలాగే ఢిల్లీవారు ప్రేంచంద్ "రంగభూమి" నవలను నాటకీకరించి హిందీలో ఇక్కడ ప్రదర్శించారు.

యన్.టి.ఆర్. ప్రభుత్వం చేసిన తప్పిదాల్లో "అకాడమీల రద్దు" ఒకటి. అది సాహిత్యాన్ని, లలితకళల్ని, నాటక రంగాన్ని నిరుత్సాహపరిచింది.

ఇటీవల మళ్ళీ "అకాడమీల పునరుద్ధరణ" ప్రస్తావనకు వస్తూ వుంది. - "నాటక రంగం" విడిగా అకాడమీగా ఏర్పడి తగిన నిధులతో సరైన ప్రజాస్వామిక నిర్వహణలో కొనసాగితే నాటక రంగానికి మంచి భవిష్యత్తు ఉండగలదు.

హిందీ క్షేత్రంలో "నుక్కడ్" పద్ధతిలో "వీధి" నాటకాలు బలంగా ప్రజావాణిని వినిపిస్తున్నాయి. ఆ ప్రక్రియనే "సఫ్దర్ హాష్మీ" హత్యకు గురయ్యాడు. ఇప్పుడు తిరిగి ప్రజా నాట్యమండలివారు "వీధి నాటకాల్ని" ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్నారు.

నాటక ప్రదర్శనా కళ అభివృద్ధి చెందినట్టుగా "నాటక వస్తు - నైశిత్యం" దిశానిర్దేశంగా పెరగడంలేదు. రోజువారి సంఘటనల ఆధారంగానో, జీవితం ఆధారంగానో, యువత ఆధారంగానో, సందర్భాల ఆధారంగానో, జాతీయ అంతర్జాతీయ సంఘటనల ఆధారంగానో

నాటకాల్ని ఆశువుగా ప్రదర్శించే రంగస్థల కళ అభివృద్ధి చెందడం లేదు - సెట్టింగులు పాత్రల సమ్మర్దం నాటకాన్ని బతికించలేవు. ఎంతో వ్యయప్రయాసల కోర్చి ఆనందరావు సాధించిన "పడమటిగాలి" ప్రేక్షకుని ఓపికను పరీక్షించే కాలహరణ స్థాయికి వెళ్లింది -

విశ్వవిద్యాలయాలు, నాట్య విద్యాలయాలవారు బాగా శిక్షణ నిచ్చి చక్కని నటుల్ని, దర్శకుల్ని తయారు చేస్తున్నారు - అయినా "వస్తువు" ఆత్మ ప్రదక్షిణంలోనే వుంది. - రచయితల్ని ఆకర్షించేట్లుగా నాటక రంగస్థలం లేదు - ఏదో ఒక నాటకం ప్రతిభావంతంగా, లేక ప్రభావవంతంగా ప్రదర్శించాలనే ధోరణి పెరిగింది కాని ఆ నాటకం చూసిన వారికి ఆనాడు నిద్ర పట్టకుండా ఆలోచింప చేస్తున్నదా అనేది ప్రశ్న - టిక్కెట్టు కొన్నందుకు సార్ధకత వుండాలి. -

ఈనాడు రంగస్థలం ఒక ప్రత్యామ్నాయ సాంస్కృతికి పునాదులు వేసి కొత్త తరాల అభిరుచుల్ని దిగజారకుండా చూడాలి - సమాజపరంగా కొత్త తరం ఆలోచించేట్లు చూడాలి. - సాంస్కృతిక కార్యక్రమాల పేరిట సాగే "ఎగురుడు - దూకుడు"ను అడ్డుకోవాలి - 'నాటకం' జీవితనాకి ఆదర్శం కావాలి. చింతనకు వస్తువు కావాలి - ఉద్యమానికి ప్రాణం పోయాలి - నాగభూషణం "రక్తకన్నీరు" నడిచే రాజకీయాల మీద వ్యాఖ్యానంలా కొన్నాళ్లు నిలిచింది -

రసరంజని అభిరుచిని అలవాటును మార్చే ప్రక్రియలో గుణాత్మకంగా పనిచేసింది - రంగస్థలాన్ని గ్రామీణ ఉద్యమంగా మార్చడంలో సరైన అవగాహనతో ముందడుగు వేయాలి.

★ ★ ★ ★ ★

# సహృదయ రంజని

**బుఱ్ఱా సుబ్రహ్మణ్య శాస్త్రి**

'రసరంజని' అనే మాట ఏ నోట విన్నా, మనసుకు, ఎడారిలో 'ఒయాసిస్'ను గన్నంత ఆనందంగా వుంటుంది. ముఖ్యంగా ఎవరికైనా, ఉచ్చారణా క్లిష్టత లేని సాధుపదం. పదుగురు నాటకాభిమానుల కూటమితో పుట్టుకొచ్చింది. కనుక రసము - రంజనము ఏకోన్ముఖమయ్యింది. 'రసరంజని'గా ఆవిర్భవించింది.

'నాటకాంతం హి సాహిత్యం' అన్నారు. అలాటి నాటకోన్నతికై ఆవిర్భవించింది 'రసరంజని'.

చైతన్యరూప రూపక ప్రయోగ విధానాభివృద్ధికై తపించే లోక కల్యాణ కాంక్షైక జీవన రంజనం 'రసరంజని'. వారి వ్యవసాయం 'రసఫలదాయం'. అందుకే రసరంజని సర్వహృదయ రంజని నాకిష్టం.

# రసరంజని కృషి ప్రశంసనీయం

సి.యస్.రావు

ఓ ఆంధ్ర నాటక కళా పరిషత్ ఆవిర్భావం, భారతీయ నాట్య సంఘమ్ బ్రాంచిగా ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ప్రారంభం, ఆంధ్రా యూనివర్శిటీలో థియేటర్ ఆర్ట్స్ ఆవిర్భావం, ఎ.ఆర్. కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి నాటక ప్రదర్శన ఆంధ్ర నాటక రంగ చరిత్రలో ఎంత ప్రాముఖ్యమైన సంఘటనలో రసరంజని ఆవిర్భావం కూడా ఆంధ్ర నాటక రంగ చరిత్రలో అంతటి ప్రాముఖ్యం, ప్రాధాన్యం గల సంఘటన, శుభఘడియ.

రోజూ తెలుగు నాటకం ఫలానా చోట ప్రదర్శిస్తారు అనే చిరునామాగా రసరంజని పుట్టింది. రిపర్టరీని ప్రారంభించి ప్రదర్శనలను యివ్వాలనే లక్ష్యంతో కృషి చేసింది. చేస్తోంది. నాటక రంగానికే ఎంతో సేవ చేసింది. ఇంకా చేస్తోంది.

ఈ సంస్థ వెనుక నాటకాన్ని అమితంగా అభిమానించే పెద్దలు శ్రీ హెచ్.జె. దొర, శ్రీ కె.వి. రమణాచారిగారులాంటి ఉన్నతాధికారులూ, ఉదాత్త స్వభావులూ వున్నారు.

స్వర్గీయ సోమయాజులుగారు, శ్రీ చాట్లగారు, శ్రీ మొదలి నాగభూషణ్ శర్మగారు, శ్రీ దుగ్గిరాల సోమేశ్వరరావుగారు లాంటి నటులు, దర్శకులే కాకుండా, నాటకరంగ స్వచ్ఛంద సేవకుడు స్వర్గీయ గరిమెళ్ళ రామ్మూర్తిలాంటి నిస్వార్థ; నిరాడంబర కార్యకర్తలూ కొందరున్నారు.

వీరంతా రసరంజనికి ఊపిరీ, ఊతం.

నాటకరంగ అభివృద్ధికి, నాటకం ఎదుగుదలకూ, రసరంజని చేసిన, చేస్తున్న కృషి ప్రశంసనీయం.

రసరంజని మంచి రచనకూ, మంచి ప్రదర్శనకూ కృషి చేస్తోంది. టిక్కెట్లు కొని నాటకం చూసే అలవాటు ప్రేక్షకులకు చేయాలని కృషి చేస్తూ వుంది. రసరంజని పదికాలాల పాటు నిర్విఘ్నంగా, నిరంతర కృషిలో కొనసాగాలని కోరుకునే వారిలో నేనూ ఒకణ్ణి.

# స్పందన

- ఎమ్. నాగేశ్వరరావు

రసరంజని అభిమానిగా, నాటక ప్రియుడిగా యీ క్రింది విషయాలు తెలియజేయుటకు సాహసించు చున్నాను.

రసరంజని గత పన్నెండు సంవత్సరాలుగా ఎందరో మహానుభావులతో తెలుగు నాటకాన్ని టిక్కెట్టు కొని చూసేలాగ ప్రేక్షకులకు అలవాటు చేయగలిగినారు. ఇంత విశాలమైన నగరంలో నలుమూలల నుంచీ నాటకం చూచుటకు ప్రేక్షకులు వచ్చేలా చేయడం అనేది చాలా కష్టమైన పని. అయినా రసరంజని కొంతైనా సఫలీకృతం కాగలిగింది. ఈ విషయంలో ప్రజల సహకారం ఇతోధికంగా కావాలి.

ఈ పన్నెండు సంవత్సరాలలో రక రకాల సమాజాల చేత, ఇతర పట్టణాల బృందాల తోటి, ఎన్నోరకాల నాటక ప్రదర్శనలు కొనసాగాయి. అంతేగాకుండా కొన్ని ముఖ్యకథానికల్ని, నవలల్ని తెలుగు నాటకాలుగా కూడా తయారుజేసి ప్రదర్శించారు. వీరు సాధించిన ఘనవిజయము ఈ మధ్య రవీంద్ర భారతిలో 50 సంవత్సరముల క్రితం నాటకాలు నేటి తరానికి తెలియజేసేలా ప్రదర్శించి ఎంతో విజయవంతంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. వచ్చే సంవత్సరం గూడా ఇలాగే ప్రదర్శనలు నిర్వహిస్తారని ఆశిస్తున్నాను.

నాటక కళ అన్ని కళల సమాహారమని ప్రేక్షకుల ముందు తప్పులు లేకుండా ప్రదర్శించడమనేది ఒక గొప్ప అనుభూతి. నేను ముఖ్యంగా బాధపడే విషయమేమంటే కొన్నిసార్లు ప్రేక్షకుల కంటే నటులు, వారి సహాయకులే చాలామంది పని చేయడం చూశాను. ఈనాటి ప్రస్తుత సమాజంలో ప్రతి నటుడు తన జీవిత పోరాటంలో జీవనము సాగించుటకు కష్టపడుటయేగాక ఈ కళాసేవకు వారు పాటుపడే తీరుకి కళాకారులందరికీ నా జోహారులు. ఆఖరిగా రసరంజని లాంటి సమాజం చేసే సేవకు ప్రేక్షకుల నుండి, దాతల నుండి ఇతోధికంగా సహాయసంపత్తులు అందజేయవలసినదిగా అందరికీ నా అభ్యర్థన. ముగించేముందు రసరంజని సమయపాలన అమోఘము. శ్లాఘనీయము గూడా.

# TWELVE YEARS OF RASARANJANI : A REPORT

RASARANJANI is premier Theatre Organisation in Andhra Pradesh, devoted to the cause of the over-all development of Telugu Theatre. Established in 1993, the Organisation has thus far put on boards more than a Thousand performances of over two hundred plays. These plays cover a wide variety of classics drawn from Western, Indian and Telugu dramatic literature, and of Experimental plays. Rasaranjani sponsors new and original plays and commissions plays by new playwrights. For ten years Rasaranjani functioned in the Andhra Saraswatha Parishad premises with the blessings of Sri Devulapalli Ramanuja Rao and hopes to secure a premises of its own in the near future.

**One Play a Month**

Rasaranjani presents a play every month on prescribed dates, either by its own Repertory or by other important Organisations of Andhra. Some of its major productions include :

- Kanyaasulkam
- Mudraraakshasam
- Idemiti
- Srinaadhudu
- Naatakaantham
- Janame Jayam
- Kaayitam Puli
- Tughlaq
- Puli Mallee Vastunda
- Maro Mohenjodaro
- Prataaparudriyam
- Hayavadana
- Kaaki Engili
- Inspector General
- Moodu Prasnalu
- Prajaanaayakudu Prakaasam
- Anaganaga Oka Raju
- Madana Kama Raju Katha
- Idigo Devudu Chesina Bomma
- Nijam

Rasaranjani also sponsors plays by other major associations to perform in its Monthly Programme. Some of the major sponsored productions are :

- Chitranaleeyam
- Maya Bazar
- Asamardhudu
- Shirdi Sayi Mahatmyam
- Varavikrayam
- Onteddu Bandi
- Panchavati
- Bommalaata
- Andhrayugam
- Dongala Bandi
- Keerti Seshulu
- Sri Krishna Rayabaram

From its long list of successful plays, mention must be made of such Telugu classics as **Kanyasulkam, Prataparudriyam, Maro Mohenjodaro** and **Nijam**. Its historical and chronicle plays include **Mudrarakshsam, Srinadhudu** and **Prajanayakudu Prakasam**. Its productions of expermental plays like **Kayitam Puli, Anaganaga Oka Raju** and **Puli Mallee Vastunda** have been successful.

### Tickets and Annual Subscriptions

Rasaranjani believes that a mutual respect and reciprocation of empathetic understanding between the Organisation and the viewing public will go a long way in strengthening the performer - audience relationship. So it collects a token admission fee of Rs. 10/- for each of its performances. This is not to restrict viewership but to encourage and inculcate a sense of self-respect and dutiful responsibility to pay, at least nominally, to a performing group, for its creative inputs.

### All Round Development of Telugu Theatre

Rasaranjani is of the firm belief that in order to have substained, contrinuous and meaningful theatre activity, it is necessary to develop all the branches of dramatic presentations - in playwriting, acting, technical inputs and other allied branches. In order to achieve this, it conducts training programmes from time to time. Some of the major Training Programmes conducted by Rasaranjani include -

- 3 -month long training programme for actors (conducted at regular intervals)
- Playwright's Workshop (in collaboration with Sangeet Natak Akademi, New Delhi)
- Workshop for Teachers in Theatre Production (in collaboration with N.S.D.-R.R.C., Bangalore)
- Workshop in Mime (in collaboration with Dept. of Culture, A.P. & N.S.D
- Competitions of Play Scripts in Telugu (with assistance from Sri B. Krishnaiah, Former M.L.A., Nellore)

Rasaranjani's workshops on Teachers' Training workshop in Theatre Production and Mime last year have given good dividends as the successful candidates are deeply involved in theatre activities. Its agenda for this year is a 4 -month long workshop for young playwrights and a consequential Festival of plays by Young Directors.

### Festivals

In order to fulfil the desires of viewers, we have succssfully conducted Festivals of a Special nature :

- A 10 - day festival of Surabhi Theatre (in 1994 & 1996)
- A Festival of Narrative Theatre (Katha-Natak) ( for 2 years)
- A Festival of yesterdays' plays for Todays' Audience

In 2005, Rasaranjani conducted a week-long Festival of "Yesterdays' Plays for Today's Audience" in Collaboration with the Department of Culture, Govt. of Andhra Pradesh. The Festival was an unprecedented success which contained seven trend-setting plays written during 1947-1964.

**The plays presented on the Occasion are :**

- Mabhumi
- Palle Paduchu
- Naatakam
- Punarjanma
- Bhayam

- Keerthiseshulu
- Maro Mohenjodaro

Rasaranjani wants to continue the Festival process this year also with the help of the Government and also of the munificence of connoisseurs of Theatre.

**Festivals in which Rasaranjani participated**

Rasaranjani tours other district centres to perform its plays as and when on occasion is provided to it. Twenty five performance of "Prajanayakudu Prakasam' is a case in point. It toured almost every district centre with this play and performed twice in New Delhi and once in Mumbai.

**Rasaranjani participated in several Regional and National Festivals including -**

- Bharath Rang Mahotsav, New Delhi (2000-2003)
- National Theatre Festival, Nehru Centre, Mumbai (2003)
- National Theatre Festival South Zone Cultural Centre, Thanjavur (2004)
- National Theatre Festival, Madurai (2005)
- Andhra Formation Day Festival, New Delhi (2001)
- Festival of yesterdays' plays for Today's audience, Govt. of Andhra Pradesh, Hyderabad (2005)

**Grateful Thanks**

Rasaranjani has blazed a new trail in these twelve years of its hard, but meaningful journey, mainly due to the benevolence of our leaders, the untiring efforts of its own members, of the assistance of the other Theatre Groups and of the promotional and sympathetic attitude of the members of the Media.

Our Founder-President Sri H.J. Dora's guidance helped Rasaranjani to consolidate its activity base.

The benevolent care taken continuously by our President Sri K.V. Ramana, IAS has been a constant inspiration to our members. His concern for the well-being of the Organisation, both in terms of the quality of its productions and the quantity of audience response has kept us on continuous vigil. We look forward to his able leadership in the years to come.

Similarly Vice-Presidents Sri B.Ch.V. Subba Rao of the Aswini Group, Sri Chatla Sriramulu, a veteran actor-director and its Treasurer Sri D. Someswara Rao, another well-known actor, director and poet and the young and energetic members of the Executive Committee have positively contributed to the sustained development of the Organisation.

We also take this opportunity to gratefully remember and acknowledge the untiring service rendered by two stalwarts of Telugu theatre to the functioning of Rasaranjani - late Sri Garimella Rama Murthy and late Sri J.V. Somayajulu. Sri Somayajulu, the famous actor, was our guiding spirit and founder - secretary. Sri Garimella Rama Murthy was our One-Man Army, who shouldered all the responsibilities of the organisation on his lean, but sinewy shoulders. We remember them with grateful humility.

## Future Plans

Rasaranjani, besides being a performing group with its repertoire of several successful trend-setting plays, hopes to extend its activities to all fields of theatre activity which will help an over-all growth of Telugu Thatre. For this purpose it has plans to have a theatre - training school to train young talent and to have a full-fledged Repertory. It also wants to develop a Children's Threatre wing and plans to conduct workshops for Teachers in Theatre Production.

Rasaranjani embarks upon a workshop on playwriting for young playwrights, who will be the future creative centres of Telugu drama. It will also have regular workshops on acting, directing and backstage techniques as it has in the past.

Finally, Rasaranjani wants to have a more meaningful participation of the audience in the activities of the organization and opens its annual subscription programme. It hopes to enlist the support of 500 members who pay a meagre amount of Rs. 100/- each for Twelve plays. The amount may look meagre, but its benefits are huge.

Rasaranjani wants a positive approach to the theatre activity in Andhra Pradesh and so desires to have the co-operation of all sections of theare: actors, directors, associations, critics, reviewers and munificent sponsors to bring the youth into Theatre and to make Telugu Theatre a proud participant in the multiple Theatre activities that demand national recognision.

**M.N.Sarma**
Secretary

# ప్రత్యామ్నాయ నాటకరంగం : రసరంజని

- మొదలి నాగభూషణ శర్మ

ఆంధ్ర నాటక కళాపరిషత్తు సాంఘిక నాటికా నాటకాల్లో పోటీలు పెట్టడం మొదలు పెట్టిన నాటినుంచి నేటి వరకు ఎందరో రచయితలు, నాటక సమాజాలు, నటీనటులు తెలుగు నాటక రంగాన్ని పరిపుష్టం చేశారు. మొదటి అరవై సంవత్సరాలు క్రమక్రమంగా ఔత్సాహిక దశనుంచి నాటకం వృత్తి రంగస్థలం వైపుకు ఎదిగి 1943నుంచి తరువాతి అరవై సంవత్సరాలలో తిరిగి ఔత్సాహిక నాటక రంగంవైపుకు నడిచింది తెలుగు నాటకరంగం. ఒక్కసారి ఆనాటి ఈనాటి నాటకరంగ పరిస్థితులను బేరీజు వేసుకుందాం.

వీరేశలింగం గారు 1880లో తన ఔత్సాహిక నాటక ప్రదర్శనలతో నాటకరంగం ప్రాముఖ్యతని, ప్రదర్శనల ప్రాముఖ్యతని తెలుగు ప్రేక్షకులకు చాటి చెప్పారు. ఎప్పుడయితే (1887లో) ధర్మవరం పద్యనాటకాలను ప్రారంభించాడో అప్పుడే వృత్తి నాటక సమాజాలకి బీజం పడ్డది. వచన నాటకాలను ప్రదర్శనయోగ్యం చేయడానికన్నా పద్యనాటకాల తయారీ చాలా సమయం తీసుకుంటుంది. దానికి లయజ్ఞానం కావాలి. గాత్రానికి శ్రుతి పక్వత అవసరం. ఒక హార్మోనియంకి, నటుడి గాత్ర సంపత్తికి అనుసంధానం కావాలి. దీనికి ఎంతో శిక్షణ, సమయాన్ని వెచ్చించడం కావాలి. దానికి డబ్బు ఖర్చు కూడా ఎక్కువ. వీటినన్నింటినీ దృష్టిలో వుంచుకొని నాటక ప్రదర్శనలను వృత్తిగా స్వీకరించడం అవసరం అయింది. వృత్తి నాటక నటుల వైయుక్తిక జీవనవిధానాలను ప్రక్కకు పెడితే పద్య నాటక ప్రయోగం ఎక్కువ ప్రయాసతో కూడుకున్న పని అని అర్థం అవుతుంది.

మరి పద్య నాటకాలతో పాటు గద్య నాటకాలున్నాయి గదా, వాటి స్థితి ఏమిటి? కాలేజీల్లో, క్లబ్బుల్లో ఉబుసుపోకకు, వినోదానికి, కొంతలో కొంత సాంఘిక అవహేళనకు గద్య నాటకం ఉపయోగించారు. ప్రహసనాలన్నీ యిలా వచ్చినవే! భమిడిపాటి కామేశ్వరరావు గారు, విశ్వనాథ కవి రాజుగారు, మల్లాది వెంకటకృష్ణశర్మ ప్రభృతులు హాయిగా నవ్వుకోడానికి వీలయిన సంఘటనాత్మక నాటకాలు, నాటికలు రాశారు; వాటిని హైస్కూలు, కాలేజీల వార్షికోత్సవాల్లో విరివిగా ప్రదర్శించారు. సాంఘిక సమస్యల్ని స్వీకరించి నేరుగానో, అన్యోపదేశంగానో వచ్చిన నాటకాలన్నీ (1920-40 మధ్య కాలంలో ఇటువంటివి కోకొల్లలు) పద్యగద్యాలు రెంటిలోను రాసినవి. వెనకటి పద్యనాటకాలలో కన్న వీటిలో భాష సరళం. ఆ రకంగా సాంఘిక సమస్యా పద్యనాటకాలు వచ్చాయి. కాళ్ళకూరి నారాయణరావు, గుళ్ళపల్లి నారాయణమూర్తి, దామరాజు పుండరీకాక్షుడు, వేదాంతకవి వంటి వాళ్ళు సమకాలీన సాంఘిక సమస్యలను స్వీకరించి ఆనాటి నాటకరంగంలో ప్రధాన మాధ్యమం అయిన పద్య నాటకం ద్వారానే తమ రచనలు చేశారు. ఇవి అన్నీ 1943 కన్న ముందు వచ్చినవి.

1943 నుంచి ఆంధ్ర నాటక కళా పరిషత్తు గద్య నాటకానికి పెద్దపీట వెయ్యడం మొదలు పెట్టింది. సాంఘిక సమస్యకు గద్యాన్ని మించిన మాధ్యమం లేదని రాఘవ ఒక ఉద్యమం లేవనెత్తాడు. పర్యవసానంగా సాంఘిక సమస్యా గద్య నాటకాలు తెలుగునాట స్థిరపడి పోయాయి. అప్పటినుంచే రెండవ ఔత్సాహిక నాటక రంగం తిరిగి బలం పుంజుకోవడం మొదలు పెట్టింది. క్రమేపీ నాటకాల్లో ఎటువంటి పద్యాలూ ఉంచకూడదన్న నియమం కూడా పెట్టుకున్నారు కొందరు రచయితలు. 1960లో అప్పటి సంగీత నాటక అకాడమీ చేసిన సర్వేలో మొత్తం రాష్ట్రంలో 800 నాటక సమాజాలున్నాయని, అందులో 560 సాంఘిక నాటకాలు ఆడే ఔత్సాహిక సమాజాలని, మిగిలిన 240 పద్య నాటక సమాజాలని, ఇందులో కూడా 40 శాతం మాత్రమే వృత్తి నాటక నటులనీ, మిగిలిన వారు ఔత్సాహిక నటులనీ తేలింది. ఇవాళ దాదాపు 400 సమాజాలు గద్య నాటకాలు ఆడుతున్నాయని, 150 వరకు చిన్న, పెద్ద సమాజాలు పద్యనాటకాలు వేస్తూ వుంటాయని తెలుస్తున్నది.

అంటే రానురాను వృత్తి నాటక సమాజాలు అడుగంటి ఉన్న పద్యనాటక సమాజాలలోని ఔత్సాహిక నటులు కూడా కాస్తో కూస్తో 'కిరాయి' తీసుకుని అవసరమైనప్పుడు నాటకాలాడుతూన్నారు. గద్యనాటకాల ప్రాభవం ఎక్కువై పద్యనాటకాలు మూలపడ్డనాటినుంచి (పద్యనాటకాలు మూలపడడానికి గద్యనాటకాల ప్రభావం ఒక్కటే కారణం కాదు. కర్ణుడు అర్జురి వలన మరణించినట్లు పద్యనాటక వైభవం తగ్గడానికి కనీసం ఆరు కారణాలు చెప్పవచ్చు) వృత్తి నాటకం అటకెక్కింది. ప్రఖ్యాత నటీనటులు సినిమాలలోకి, అంతగా రాణించని నటులు కాంట్రాక్టరు చేతుల్లోను ఇరుక్కుపోయారు. గద్యనాటకం కోసమే ఔత్సాహిక నాటక సమాజాలు పుట్టుకొచ్చాయి. మా భూమి వంటి నాటకాలను ప్రదర్శించిన ప్రజానాట్యమండలి రంగంలో ఉంటే వృత్తి నాటక రంగం మరో మలుపు తిరిగి ఉండేది. కాని అది పురిట్లోనే పోవలసిన కారణాలు ఉత్పన్నం అయ్యాయి. అందువల్ల మిగిలినది గద్యనాటకం; దానిని ప్రదర్శించే ఔత్సాహిక నాటక సమాజాలు.

'పరిషత్తు' అనే మాటను ఆంధ్రనాటక కళా పరిషత్తుకు విశ్వనాథకవిరాజుగారు ఎప్పుడు పెట్టారో (1928 ఆగస్టు 8న ఆ మాట పుట్టింది) గాని, ఆనాటినుంచి పోటీ నాటక సంస్థలన్నీ పరిషత్తులైనాయి. పరిషత్తులు పెరిగిన కొద్దీ ఔత్సాహిక నాటక సమాజాలు పెరిగాయి. ఔత్సాహిక నాటక సమాజాల రద్దీ పెరిగన నాటినుంచీ పరిషత్తులూ పెరిగాయి. 72 పరిషత్తులు యీనాడు పోటీలు నిర్వహిస్తూ వుండడం తెలుగు నాటకరంగ ఉచ్ఛదశకు కారణమని కొందరు సీరియస్ నాటక మిత్రులు యీనాటికీ నమ్మడం వెనుక యీ సాంఘిక సమస్యా నాటకం, దానికి మాధ్యమమైన వచన నాటకం, దానిని ప్రదర్శించే ఔత్సాహిక నట దర్శకులు ఉన్నారు.

పరిషత్తులు - వస్తున్న సమస్యా నాటకాలకు చక్కని వేదికను కలిగించాయి. ఒక మూసలో నాటకాలు ఉంటాయన్న భావం స్పష్టమయింది. కొందరు కొత్త సమస్యల్ని తీసుకున్నారు. కొందరు కొత్త కోణాలనుంచి సమస్యల్ని వీక్షించారు. అయితే పద్యనాటకాలను గురించి చెప్పుకునేటంత సాహిత్య పరిపుష్టత, ప్రయోగవైశిష్ట్యం, కథాగమనం, ఇతివృత్త నిర్మాణం వచన నాటకాలలో రానురాను తక్కువై పోతూవచ్చింది. వెనకటి రోజుల్లో పద్యంరాసినవాడల్లా నాటకకవి అయిపోయినట్లు యీనాడు గద్యం రాస్తే సాంఘిక నాటక కర్త అవుతున్నాడు.

పద్యంలో గణాలు మాత్రమే ముఖ్యం అనుకున్నారు చాలమంది పద్యనాటక కర్తలు. అలాగే సాఫీగా సాగే గద్యం, కొంత పదునుగా రాసే సంభాషణలు తెలిసి, కాస్త శబ్ద చాతుర్యం చూపించగలిగిన వాళ్లు వచన నాటక కర్తలవుతున్నారు. కథాకథన చాతుర్యం, ఇతివృత్త నిర్మాణ కౌశలం, భాషా పాటవం వంటివి పద్యకావ్యాలకు అవసరం. ఇవాళ కావ్యాలు రాసే పద్యకవులు తక్కువైనట్లుగానే, ఇతివృత్త చాతుర్యం కలిగిన నాటకాలు రాసే రచయితలు తక్కువ అవుతున్నారు. ఒక సమస్యను చిత్రించడానికి దానికి అనువుగాను, వ్యతిరేకంగాను ఉన్న వర్గాలను సృష్టించడం, వారిమధ్య సంఘర్షణే నాటక సంఘర్షణగా చాలాసార్లు సృష్టించబడుతున్నది. అంటే ప్రతీకల మధ్య సంఘర్షణగా నిలిచి, పాత్రల వ్యక్తిత్వ చిత్రణకు ప్రాధాన్యత లోపిస్తున్నది. టూ డైమెన్షనల్ పాత్రలే మనకు ముఖ్యం అయ్యాయి. అంటే ఆలోచనలను రేకెత్తిస్తూనే పరిపుష్టమైన నిర్మాణ శిల్పం గల నాటకాల అవసరాన్ని మనం గుర్తించాలి.

పరిషత్తులలోనే ఆడే ఔత్సాహిక నాటకాలు అటు నాటక కర్తలకు, నాటక సమాజాలకు నటులకు కావలసిన చక్కని వేదికను, కొంత ధనసంపత్తిని యిచ్చి ప్రోత్సహిస్తున్నది. ఒక మంచి నాటకం తయారైతే అది పది పరిషత్తులలో విజయవంతంగా ఆడితే మనకు పారితోషకం అధికంగా ముడుతుందన్న ఆశ నాటక సమాజ నిర్వాహకులను ఆ వైపుకు పరుగులు తీయిస్తున్నది. ఇది ఇటీవలి ప్రోత్సాహకం.

దీనికి మరో పార్శ్వం ఉంది. సమాజాల నిర్వాహకులు, దర్శకులు, నటులు కూడా నాటక ప్రదర్శనకు సాధ్యమైనంతవరకు ఎక్కువ ఖర్చు కాకుండా చూసుకుంటారు. అది తమ జేబుల్లో నుంచి పెట్టుకోవాలి గనక. అందువల్లనే తక్కువ నటీనటులతో, ఒకే ఒక్క స్త్రీ పాత్ర, ఒకే రంగంలో జరిగే నాటకాలు సమాజాలకు ఆకర్షణీయం అయ్యాయి.

ఇటువంటి నాటకాలు సాంఘిక సమస్యల్ని చిత్రించినా "నియమితం"గానే చిత్రించాలి. ఇద్దరు అమ్మాయిలు నాటకంలో ఉంటేనో, పదిహేనుమంది నటీనటులుంటేనో "అనవసరమైన" ఖర్చు. పరిషత్తు వాళ్లు కాలవ్యవధికి ఒప్పుకోరు కనుక ఒకే రంగం లేదా రెండురంగాలు ఒకే ప్రదేశంలో. పరిషత్తుల్లో కావలసిన లైట్లు ఉండవు గనుక రెండు హాలోజిన్ లైట్లతో నాటకం నడిపించే అలవాటు. అటువంటి నియమిత కాంతి సాధనాలు వాడడం ఒక్క మధ్యతరగతి యింటి 'ముందు గదే' కనుక అదే మన నాటక సంఘర్షణా వేదిక అవుతున్నది. ఉన్న పరిధుల్లో నాటక సమాజాలు చెప్పుకోదగిన పరిణతినే చూపుతున్నా మొత్తం పరిస్థితి చర్విత చర్వణం అవుతున్నది.

అందువల్ల ఈనాడు మనం ఆలోచించవలసిన విషయాలు రెండు. ఒకటి - ఇప్పటి పరిస్థితుల్లో యిటువంటి నాటకాలను యిలాగే ప్రదర్శించక తప్పదు అనిపించడం. రెండవది - ఈ "ఔత్సాహిక నాటకల"కు ప్రత్యామ్నాయంగా పైన చెప్పిన 'నియమిత" స్థితిగతులను అధిగమించి నాటక వైవిధ్యాన్ని చూపగల మరో "ప్రత్యామ్నాయ నాటకరంగం" (ఆల్టర్‌నేట్ థియేటర్) ఏమిటో ఆలోచించడం.

ఈ 'ప్రత్యామ్నాయ రంగస్థలం'లో - నాటకాలు గద్యంలోనో, పద్యంలోనో మాత్రమే రాయాలన్న నియమం ఉండదు. ఒకే సెట్టు వుండాలన్న నియమం ఉండదు. కాంతి ప్రసారం నాటక స్థితిగతులకు అనువైనదిగా ఉంటుంది.

నాటకం సంఘర్షణల బాహ్య స్వరూపాన్నే కాక అంతర స్వరూపాన్ని, సంఘర్షణల 'విశ్వరూపత'ను నాటకం సూచించాలి. వైవిధ్యభరితమైన సమస్యల్ని, నిర్మాణ వైశిష్ట్యంతోపాటు పటిష్టమైన పాత్రలను చిత్రించేవిధంగా, నాటకాలకు కథా వస్తువులు స్వీకరించాలి.

అనేక నట సాధనాలను మన సంస్కృతీ వారసత్వం మనకు యిచ్చినా మనం వాటిని ఉపయోగించడం లేదు. జానపద, సంస్కృత నాటక ప్రదర్శనా, నటనా విధానాలతో మనకు ఏ మాత్రం పరిచయం లేదు. ఆయా నాటకాల అవసరాలను బట్టి ఈనాడు కూడా వాటిని విరివిగా వాడుకోవాలి. అంటే నాటకం యిప్పుడున్న తన పరిధులను విస్తృత పరుచుకోవాలి.

నటుడు తాను మరే వృత్తిలో జీవించినా వచ్చే రాబడి సొంతం కాకపోయినా, కొంతయినా నాటకం ఇవ్వగలగాలి. సర్వాంగ సుందరమైన నాటక రచనా కౌశలంతోపాటు నిర్మాణ కుశలత కూడా చోటు చేసుకోవాలి.

ప్రేక్షకులు ఆదరించి, ఆనందించే చక్కని, పరిపూర్ణమైన వినోదాన్ని అందించాలి.

అది వృత్తి నాటకం ద్వారానే సాధ్యం అని ఇవ్వాళ కొందరు నాటకాల వాళ్ళయినా నమ్మడం నాటకరంగ స్థితిగతులలో వస్తున్న మార్పులకు నిదర్శమని భావిస్తారు.

అయితే పరిపూర్ణమైన వృత్తి నాటకం రావడానికి ఎంతోకాలం, ఎందరిదో శ్రమ, ఎంతో ఆలోచన అవసరం.

ఔత్సాహిక నాటకాల అవసరాలను తీర్చే పరిషత్తులతో పాటు వృత్తి నాటకం వైపుకు పోగల అవసరాన్ని గుర్తించి అందుకు యీనాడు మధ్యేమార్గంగా నిలిచే ప్రత్యామ్నాయ నాటకరంగం వైపు మనం దృష్టి సారించాలి.

అటువంటి ఒక మాధ్యమం 'రిపర్టరీ'. నాటక శిక్షణను పొందడం, మంచి దర్శకుల చేతిలో తర్ఫీదు పొంది, ఈనాటి ప్రదర్శనా పరిధులను అధిగమించి నాటకాలను ప్రదర్శించడం, దానికితోడు నాటకంలో పనిచేస్తున్న ప్రతిఒక్కరికీ ఆయా పనులకు తగిన పారితోషికం ఇవ్వగలగడం - ఇవీ రిపర్టరీ అవసరాలు. ఈ అవసరాలతోపాటు ప్రేక్షకుల యెడ నాటక సమాజాల బాధ్యతలను కూడా మనం

గుర్తుంచుకోవాలి. సంవిధాన వైశిష్ట్యం, సమస్యల లోతుల్ని తరిచి చూపడం, పాత్రల చిత్రణలో వైచిత్రి - వీటితో కూడిన నాటకాలు రావాలి. వాటితోపాటు ఇప్పటికే విశిష్ట నాటకాలుగా పేరుపొందిన నాటకాలను, కొత్త ప్రయోగాత్మక నాటకాలను ఈ రిపర్టరీ(లు) ప్రదర్శించాలి.

అటువంటి రిపర్టరీలు ప్రతి నగరంలోనూ ఉండాలి. జిల్లాకు ఒకటి ఉండవచ్చు. వీటినే కమ్యూనిటీ థియేటర్స్‌గా మలుచుకొని ఆయా "సామాజిక సమూహాల" (Communities) కు అవసరమైన నాటకాలను ప్రదర్శించే అవకాశాన్ని అందుకోవచ్చు.

అటువంటి ప్రత్యామ్నాయ రంగస్థలాన్ని గురించి ఆలోచించే సమయం ఆసన్నమయింది.

విశిష్ట నాటకాలను (క్లాసిక్స్) ప్రదర్శించడం, సరికొత్త ప్రయోగాలవైపుకు దృష్టి సారించడం, నియమితమైన రోజుల్లో నాటకాలు ప్రదర్శించడం, ఒకే నాటకాన్ని పలు ప్రదేశాల్లో ప్రదర్శించగలగడం, నట సాంకేతిక శిక్షణ, టిక్కెట్లు పెట్టి నాటకాలను ప్రదర్శించడం - ఇవన్నీ రిపర్టరీ బాధ్యతలు.

ఇటువంటి  ప్రత్యామ్నాయ నాటకరంగ నిర్మాణం దిశగా రసరంజని తన కార్యక్రమాలను రూపుదిద్దుకుంటోంది.

# ఆధునిక ఆంధ్ర నాటక యుగకర్త ఆత్రేయ

- చాట్ల శ్రీరాములు

ఆధునిక తెలుగు నాటక రంగ ఆవిర్భావానికి కందుకూరి వీరేశలింగంగారు చేసిన సేవతో ఆధునిక ఆంధ్ర నాటక రచనకు ఆత్రేయ చేసిన సేవను పోల్చవచ్చు. పద్యనాటకాలకు క్రమంగా ఆదరణ తగ్గిపోతున్న సమయంలో సమకాలీన సాంఘిక సమస్యా చిత్రణ ఎడల మొగ్గు చూపిన ఆద్యులు రాజమన్నార్, చలం ప్రభృతులు. అయితే వారి రచనలు ఎక్కువ ప్రదర్శనకు నోచుకోలేదు. వచనంలో వున్న సమస్యా నాటకానికి ఆంధ్రదేశంలో 1. ఆంధ్రనాటక కళా పరిషత్తు, 2. ప్రజానాట్య మండలి, 3. ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు ప్రయోగ నాటక రంగస్థలం ప్రాణం పోశాయి. తన వచన సమస్యా నాటకాల ద్వారా యీ మూడు ఉద్యమాలకూ ప్రాణం పోసినవాడు ఆత్రేయ.

ఒక రచయిత నాటకాన్ని గానీ, నాటికను గానీ ప్రదర్శించాలనుకున్న ప్రయోక్త కేవలం ఆ ఒక్క నాటకాన్నో, నాటికనో చదివితే సరిపోదు. ఆ రచయిత యితర రచనల నేపథ్యం తెలుసుకోవడమే గాక, ఆ రచయిత పుట్టి పెరిగిన సమాజ స్థితిగతులు, అవసరాలు కూడా అధ్యయనం చేసినప్పుడే నాటక ప్రయోగానికి సరైన న్యాయం చేసినవాడవుతాడు.

పద్య నాటకం ఊబి నుండి, నాటి వాతావరణం నుండి తెలుగు నాటకం బయటపడడానికి ఆద్యుడు ఆత్రేయ. కన్యాశుల్కం పుట్టిన అర్ధ శతాబ్దం తదుపరి అర్థవంతమైన తెలుగు నాటకానికి శ్రీకారం చుట్టిన వాడు ఆత్రేయ. సామాన్యుడి ఆవేదన, ఆ సామాన్యుణ్ణి exploit చేసే వున్నవాడి స్వార్థం, రాజకీయాల కుళ్ళును ప్రక్షాళన చేసిన ఆత్రేయ రచనలు నాటికీ, నేటికీ, ఏ నాటికీ తెలుగు నాటక రంగాన్ని సుసంపన్నం చేస్తాయి.

ఆత్రేయ తన నాటకాల్ని సగటు మానవుడి సంఘర్షణల మీదనే వ్రాయలేదు. అతని మొత్తం రచనల్ని పరిశీలిస్తే ఆయనలో మొదట ఒక కాల్పనిక వాది (Romanticist) వున్నాడు. తరువాత ఒక వాస్తవికవాది (Realist) ఉద్భవించాడు. తదుపరి ఒక ప్రతీకవాది(Symbolist)గా మారాడాయన. మాటల్లోని భావాన్ని సంకేతాల్లోకి మార్చిన ఆర్థికుడాయన. పదాలని వాడడంలో వాక్య నిర్మాణంలో ఆయనలో వున్న పొదుపరితనం (Economy) మరొకరికి సాధ్యం కాదు. ఆత్రేయ నాటకాల్లో మరో విశిష్టత. నాటకంలోని పాత్రలకంటే సమస్య ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ సమస్య ప్రాధాన్యత, ప్రక్షేపణల కోసం ఆయన ఎన్నుకున్న కథా వస్తువు ఎంత గొప్పదో, ఆ కథా నిర్వహణ అంతకంటే గొప్పది. Choice of words, Choice of expressions అమోఘం. కొందరు రచయితలు శబ్దరహితంగా చెప్పగలిగిన విషయాన్ని మాటల్లో చెబితే యీయన ఒక sound ని silence తో substitute చెయ్యగలడు. అంటే మాటల మధ్య నిశ్శబ్దం ద్వారా తనని తాను మరింత గంభీరంగా Express చెయ్యగలడు. నీళ్ళల్లో చేపల అడుగుల్ని గుర్తించవచ్చు గాని ఆత్రేయ అక్షరాలను విశ్లేషించడం కష్టం అన్నారు ప్రముఖ కవి సి. నారాయణరెడ్డి ఒకానొక సందర్భంలో. ఒక కొత్త నాటక పరిభాషను (Theatre Language) సృష్టించినవాడు ఆత్రేయ. సంభాషణను త్వరితగతిని నడిపించే తీరు, పాత్ర మనస్తత్వ నిరూపణకి రిపార్టీని ఉపయోగించే విధానంపై, ఒక పాత్ర సంభాషణలోని చివరి మాటపై తరువాతి పాత్ర సంభాషణ ప్రారంభించడం లాంటి విశిష్ట ప్రయోగాలు చేసిన వాడు ఆత్రేయ.

కాళిదాసు కావ్యాలన్నీ చదివి యీ కావ్యాలు వ్రాయడానికి కాళిదాసుకి inspiration ఏమిటి అని ప్రశ్నించుకుంటే వచ్చే సమాధానం ఒక్కటే 'విరహం'. జీవితంలో ఎంతో విరహాన్ని అనుభవిస్తే తప్ప ఆ కావ్యాలను అలా మలచలేడు. అలాగే ఆత్రేయ నాటక సాహిత్యం చదివితే వాటన్నింటికీ అంతస్సూత్రంగా నిలిచినది 'విశ్వమానవ కళ్యాణం'. అది ఆయనలోని మానవతావాదిని మనకి చూపిస్తుంది.

నార్వేలో ఇబ్సెన్, రష్యాలో చెకోవ్ వాస్తవికతా వాదానికి నాంది పలికితే, ఆంధ్రదేశంలో ఆ బాటలో పయనించినవాడు ఆత్రేయ. ఆ తరువాతి పాశ్చాత్య నాటకకర్తలు ప్రతీకవాదం వైపు మొగ్గు చూపితే వారి ప్రమేయం, ప్రభావం లేకుండానే నాటకంలో ప్రతీక వాదాన్ని ప్రవేశపెట్టినవాడు ఆత్రేయ. ఆంధ్రనాటక కళాపరిషత్తు సన్మానంలో మాధవపెద్ది వెంకట్రామయ్యగారు నాటకరంగం మీద వచన నాటకం, పద్యనాటకానికి ఏ మాత్రం తీసిపోదని నిరూపించినందుకు ఆశీస్సులందించారు.

సినిమా రచన, నాటకరచన, మాట, పాట ఆత్రేయ కుడి ఎడమ చేతుల్తో ఆడుకున్న ఆటలు. ఉదాహరణకి 'అశోక సమ్రాట్' నాటకంలో అశోకుడి ఆజ్ఞ మేరకు బౌద్ధ సన్యాసిని బంధించడానికొచ్చిన కారాగారాధికారిని బౌద్ధ సన్యాసి ప్రశ్నించిన తీరు గమనించండి.

'నువ్వెందుకు నన్ను బంధిస్తావు? కారణం ఎరగవు. నేను చెప్తా విను. నేను నీకూ, నాకూ ప్రపంచానికీ మంచి చెప్పాను. ఆ మంచి ఒక్క రాజుకు నచ్చలేదు. ఆ ఒక్క రాజు కోసం నువ్వు నన్ను బంధిస్తున్నావు. అంతేనా? నీకో హృదయం ఎందుకు? నీకు తల ఎందుకు? తలలో యీ మెదడెందుకు?' ఒక మనిషిలో ఆలోచనాశక్తిని కోల్పోయి ఓ రాజు దగ్గర భావదారిద్ర్యంతో బతుకుతున్నాడన్న విషయాన్ని యింత succinet గా మరెవరూ వ్యక్తీకరించలేదు.

